క్లుప్తంగా

శరీర, అవయవ దానంపై అవగాహన అవసరం



నయీంనగర్: శరీర, అవయవ దానంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, కార్డియాలజిస్ట్ దాసరి ప్రసాద్‌రావు సూచించారు. గోపాల్‌పూర్ జంక్షన్ ఆదర్శ కాలనీలో సామాజికవేత్త పరికిపండ్ల వేణు స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర నేత్ర, శరీర, అవయవ దాతల ఐక్యవేదిక సమావేశాన్ని కోఆర్డినేటర్ కోస్‌రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ మరణానంతరం ప్రతిఒక్కరూ తమ నేత్రాలు, శరీర, అవయవాలు దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ నేత్ర, శరీర, అవయవ దాతల సంఘం రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్, కోకన్వీనర్ చల్లా రాంచందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు కరేటి శంకర్‌రావు, శ్రవణ్‌కుమార్, కామిడి సతీష్‌రెడ్డి, రాజు, యుగేందర్, ఐ బ్యాంక్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, రాధాకృష్ణ, విజయ, మహేందర్‌రెడ్డి, నవీన్‌కుమార్, భిక్షపతి, వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెంట్రల్ విజిలెన్స్ కమిటీ సభ్యుడికి సన్మానం



ఖిలా వరంగల్: సెంట్రల్ విజిలెన్స్ కమిటీ జిల్లా సభ్యుడిగా నియమితులైన కొయ్యాడ ప్రభాకర్‌ను ఓరుగల్లు వర్కర్స్ మిత్రులు ఆదివారం సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫసి, రాము, హరి, నరేష్, శ్రవణ్, విక్కీ, రాజేష్, బొట్టు శ్రీనివాస్, గౌతం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేఖ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుకలను నియోగజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కేట్‌లు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. - సాక్షి నెట్‌వర్క్

హాస్టల్ విద్యార్థులకు ఇబ్బంది ఉండొద్దు..

కాశోజీ సెంటర్: వర్షాకాలంలో వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీటీడీఓ సౌజన్య ఆదేశించారు. ఆదివారం జూమ్ మీటింగ్ ద్వారా హాస్టళ్ల స్థితిగతులను హెచ్‌ఎం, హెచ్‌డబ్ల్యూఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిథిలమైన గదులు, లీకేజీ గదుల్లో విద్యార్థులు లేకుండా చూసుకోవాలని, ఫుడ్ పాయిజనింగ్ సమస్యలు లేకుండా వేడి ఆహారం వడ్డించాలని చెప్పారు. ఆహారం పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల, వసతి గృహం ఆవరణంలో నీరు నిల్వలేకుండా తగిన చర్యలు చేపట్టాలని, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే తెలియచేయడానికి ఐటీడీఏ అత్యవసర కంట్రోల్ నంబర్‌లను సంప్రదించాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు డీడీ లేదా డీటీడీఓ ఆమోదం లేకుండా హెచ్‌ఎంలు, హెచ్‌డబ్ల్యూఓలు సెలవులు తీసుకోవద్దని తెలిపారు.

విద్యుత్ సమస్యలుంటే ఫోన్ చేయండి

వరంగల్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో విద్యుత్ సమస్యలు ఏర్పడితే తమ సిబ్బంది, అధికారులను సంప్రదించాని ఎన్పీడీసీఎల్ ఎస్‌ఈ మధుసూదన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్, సిబ్బందిని లేదా వరంగల్ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1912, 1800 425 0028లో సంప్రదించాలన్నారు.

ఖిలావరంగల్ ఫోర్ట్‌రోడ్	79016 28356
మామునూరు	94408 11355
కరీమాబాద్	94408 11351
శంభునిపేట	83339 23910
వరంగల్ (ఏజీమిల్)	94408 11352
స్టేషన్‌రోడ్	94408 11350
మట్టెవాడ	94408 11349
దేశాయిపేట	94910 58647
పోచమ్మమైదాన్	94408 11348
ఆరెపల్లి	79016 28355

నగరంలో గురుపౌర్ణమి వేడుకలు



భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే నాయిని



వరంగల్: గురుధామంలో వేడుకల్లో పాల్గొన్న నందన్, ప్రముఖులు



సాయినగర్‌లో షిర్డిసాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు

హన్మకొండ కల్చరల్: ఆషాఢ శుద్ధ పౌర్ణమి గురుపౌర్ణమిని పురస్కరించుకుని హనుమకొండ బస్టాండ్ సమీపంలోని శ్రీషిర్డి సాయిబాబా మందిరం, కేయూసీ రోడ్డు యాదవనగర్‌లోని సాయిబాబా ఆలయం, పద్మాక్షినగర్‌లోని సాయిబాబా ఆలయం, భద్రకాళి దేవాలయం సమీపంలోని సాయిబాబా మందిరం, వరంగల్ స్టేషన్‌రోడ్డులోని కృష్ణాకాలనీలోని షిర్డిసాయిబాబా నిలయంలో ఆదివారం ఉదయం ప్రభాతసేవ, కాగడ హారతి, ప్రత్యేక పూజలు, భోజనప్రసాదాల వితరణ చేశారు.

వేయిస్తంభాల దేవాలయంలో..

హన్మకొండ కల్చరల్: ఆషాఢ శుద్ధ పౌర్ణమి వ్యాసపౌర్ణమిని పురస్కరించుకుని రుద్రేశ్వరస్వామి వేయిస్తంభాల దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు గంగు మణికంఠశర్మ, అర్చకులు ఉదయం నుంచి సుప్రభాతసేవ, ఉత్తిష్ఠ గణపతికి నారికేళ జలాభిషేకం, గరికార్చన, రుద్రేశ్వరస్వామికి మహాన్యాస పూర్వక అఘోర పాశుపత రుద్రాభిషేకం చేశారు. హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయాన్ని దర్శించుకున్నారు.

కనులపండువగా వేడుకలు

మామునూరు: నగరంలో వరంగల్ శివనగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరం, టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలోని బాబా మందిరంలో వేడుకలను నిర్వహించారు. 43వ డివిజన్ సాయినగర్ కాలనీలో కొండపాక రామ్మూర్తి, కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. శివనగర్ బాబా మందిరంలో స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి బాబాను దర్శించుకోగా, టీఎస్ఎస్పీ బెటాలియన్ బాబా మందిరంలో పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, కమాండెంట్ బి.రామ్‌ప్రసాద్ కుటుంబ సమేతంగా బాబాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జలగం అనిత, డీఎస్పీ వేణుగోపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ వడ్డె నరేష్‌కుమార్, రంజిత్‌రావు, జలగం రమేష్ పాల్గొన్నారు.

సప్తధామంలో..

వరంగల్: గురువే శివుడు..శివుడే గురువు అని పూజ్య గురుదేవులు కందుకూరి శివానందమూర్తి చెప్పేవారిని తెలంగాణ విజిలెన్స్ మాజీ కమిషనర్ కేఆర్.నందన్ గుర్తుచేశారు. ములుగురోడ్డు సమీపంలోని గురుసప్తధామంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దర్శించుకుని మాట్లాడారు. అనంతరం గురువు భాషణ పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ.సుబ్రహ్మణ్యం, డీఐజీ గోపాల్‌రెడ్డి, అడిషనల్ డీజీపీ తివారి, ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, సినీ నిర్మాత అశోక్‌కుమార్, ట్రస్టీలు రాధిక, రాధా, బండారు సాయినారాయణ, సోమ రామయ్య, మాదారపు సదాశివుడు, లాయక్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో..

హన్మకొండ అర్బన్: గురుపౌర్ణమి సందర్భంగా నగరంలోని ఏషియన్‌మాల్ సమీపంలో షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మందిర పూజారులు కిషోర్ శర్మ, మణిశర్మ, చందు తెలిపారు. ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించినట్లు వివరించారు. మధ్యాహ్నం హారతిచ్చి అనంతరం మందిరంలో భక్తులకు మహాఅన్నదానం, సాయంత్రం సంధ్యాహారతి అనంతరం పల్లకీ సేవ, హారతి కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మందిర చైర్మన్ ముతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు రాకం సదానందం, నిమ్మల శ్రీనివాస్, వెయ్యిగండ్ల రమేష్, పూస సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

మల్లికాంబలో..

నగరంలోని బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని సాయిబాబా మందిరంలో బాబా విగ్రహాన్ని వివిధ రకాల పండ్లతో అలంకరించి, రకరకాల నైవేద్యాలు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్వేతార్క ఆలయంలో..

కాజీపేట: కాజీపేట శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలను అర్చకులు ఆదివారం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణ శర్మ.. శ్రీమేధ దక్షిణమూర్తి హోమం జరిపించగా, ఆలయంలోని దత్తాత్రేయస్వామి, సాయిబాబాకు అర్చకుడు సాయికృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించారు. భక్తులు శ్రీపరివార సమేత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ - రమ దంపతులు, భక్తులు పాల్గొన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని అన్నదానం చేశారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: గురుపౌర్ణమి వేడుకలు హసన్‌పర్తిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒకటవ డివిజన్ చింతగట్టు క్యాంప్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, రాజేష్, సుమన్, శ్రవణ్, సతీష్, రమేష్, ఆలయ అర్చకుడు ఆంజనేయ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షికి పూజలు చేస్తున్న సభ్యులు

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: గురుపౌర్ణమి పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశిబుగ్గలోని రంగనాథస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, చిలుపూరి సురేష్, సుల్తానా సమ్మక్క, అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయంలో ప్రత్యేక పూజలు

మడికొండ: గురుపౌర్ణమిని పురస్కరించుకొని కాజీపేట మండలం మడికొడలోని వాల్మీకి మహర్షి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం పెద్దలు బోగి లింగమూర్తి, ముష్కె సాంబయ్య, నిగ్గుల వెంకటప్రసాద్, బోగి వెంకటస్వామి, కుమారస్వామి, పెనుకుల రవిందర్, తట్ల సందీప్ పాల్గొన్నారు.



మల్లికాంబలోని సాయిబాబా మందిరం వద్ద..



కాజీపేట: కాజీపేట శ్వేతార్కాలయంలో..



కాశిబుగ్గ: రంగనాథస్వామి దేవాలయంలో..



హసన్‌పర్తి: పూజలు చేస్తున్న భక్తులు

వైద్యశాఖ బదిలీల్లో అక్రమాలు

- ఆఫీస్ బేరర్ల పేరుతో ఉన్నచోటే తిష్ట
- లబోదిబోమంటున్న 'బదిలీ ఉద్యోగులు'
- మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్

వరంగల్: వైద్యశాఖలో చేపట్టిన బదిలీల్లో అక్రమాలు జరిగాయంటూ బదిలీ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. నాలుగేళ్లు ఒకేచోట పనిచేసిన ఉద్యోగులను క్యాడర్ వారీగా 40 శాతానికి మించకుండా బదిలీ చేయాలని, ఉద్యోగుల గుర్తింపు సంఘం సంఘం అధ్యక్ష, కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కోశాధికారి (ఆఫీసు బేరర్లు)లైతే వారి 6 సంవత్సరాల సీనియారిటీని పరిగణనలోకి మినహాయింపు ఇచ్చి బదిలీ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయన్నారు. వరంగల్ జిల్లా పరిధిలో ఫార్మసిస్టులు, సీనియర్ అసిస్టెంట్ల బదిలీల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని ఉద్యోగులు వాపోతున్నారు. ఆఫీస్ బేరర్ అని తప్పుడు పత్రాలను సృష్టించి సీకేఎం ఆస్పత్రిలో ఫార్మసిస్టు గ్రేడ్-2గా 26 ఏళ్లుగా పనిచేస్తున్న ప్రకాశ్‌రావుకు బదిలీలో అదేస్థానంలో పోస్టింగ్ ఇచ్చారు. హనుమకొండ టీబీ హాస్పిటల్‌లో పనిచేస్తున్న గ్రేడ్-2 ఫార్మసిస్టు మాధవి, పెగడపల్లిలో ఏడేళ్లుగా పనిచేస్తున్న ఫార్మసిస్టు శైలజ, కడిపికొండలో 6 సంవత్సరాలుగా పనిచేస్తున్న విజయలక్ష్మి, ధర్మసాగర్‌లో ఆరేళ్లుగా పనిచేస్తున్న శ్రీదేవి బదిలీ కాలేదని బదిలీ అయిన ఫార్మసిస్టులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫోకల్ నుంచి నాన్ ఫోకల్‌కు బదిలీ కావాల్సిన ఐదుగురు ఫార్మసిస్టులను ఫోకల్ స్థానాల్లోకి బదిలీ చేయడం వివాదాస్పదమైంది. ఎంజీఎం, కేఎంసీ, జీఎంహెచ్, కంటి ఆస్పత్రుల్లో సుదర్శన్ (7 సంవత్సరాలు), మోజొద్దీన్ (17 సంవత్సరాలు), లక్ష్మీప్రసాద్ (12 సంవత్సరాలు), వంశీధర్‌బాబు (12 సంవత్సరాలు), రవీందర్ (11 సంవత్సరాలు), గౌతం (11 సంవత్సరాలు), రవికుమార్ (11 సంవత్సరాలు), ఫాతిమా (6 సంవత్సరాలు), రియాజ్ (11 సంవత్సరాలు), రాకేశ్‌ఖన్నా (6 సంవత్సరాలు), పి.రాజు (11 సంవత్సరాలు), బి.సుదర్శన్ (18 సంవత్సరాలు), సందీప్ (గీసుకొండలో 9 సంవత్సరాలు) ఫోకల్‌లో పనిచేస్తున్నారు. వీరు ఆఫీస్ బేరర్ల పేరుతో ఉన్న స్థానాల్లోకి బదిలీ అయ్యేందుకు పెద్ద మొత్తంలో ఆమ్యామ్యాలు సమర్పించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరందరికీ బదిలీలు జరిగినా ఉత్తర్వులు జారీ కాలేదు. ఉత్తర్వులు ఆన్‌లైన్‌లో వస్తాయని అధికారులు చెప్పినట్లు బదిలీ అయిన ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేటలోని ఒక పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఫార్మసిస్టు కొన్నేళ్లుగా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డిప్యూటేషన్ పనిచేస్తూ ప్రస్తుత బదిలీల్లో కంటి ఆస్పత్రికి బదిలీ అయినట్లు తెలిసింది. ఆఫీస్ బేరర్ల పేరుతో జరిగిన బదిలీల్లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న టీఎన్‌జీవోస్ సంఘం నాయకుడు కలిసి చక్రం తిప్పినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఆ పత్రాలపై విచారణ జరిపితే అక్రమాలు బహిర్గతమవుతాయని ఫార్మసిస్టులు, సీనియర్ అసిస్టెంట్లు పేర్కొంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను రద్దు చేసి మళ్లీ కౌన్సెలింగ్ నిర్వహించాలని వారు కోరుతున్నారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం



కాజీపేట ప్రధాన రహదారిపైకి చేరిన వరద నీరు



మామునూరులో జాతీయ రహదారిపై..

కాజీపేట: మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కాజీపేట పట్టణంలోని పలు లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. జూబ్లీమార్కెట్, ప్రశాంత్‌నగర్, బాపూజీనగర్, ప్రగతినగర్, చైతన్యపురి తదితర కాలనీల్లోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది. దాంతో కాలువలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన రహదారులన్నీ జలంతో నిండిపోయాయి. కాజీపేట చౌరస్తా పక్కనున్న జమా మసీదు గల్లీ నీటితో నిండిపోయింది.

జాతీయ రహదారిపై వరద ప్రవాహం

మామునూరు: వర్షాలకు వరంగల్ 43వ డివిజన్ మామునూరులోని ఖమ్మం జాతీయ రహదారిపై వరదనీరు ప్రవహిస్తోంది. దాంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈక్రమంలో రహదారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పరిశీలించారు. డ్రెయినేజీ నిర్మాణంతోపాటు రోడ్డును ఎత్తు పెంచేందుకు నిధులు కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



మడికొండ: వినాయకనగర్ కాలనీలో..

మడికొండలో..

మడికొండ: 64వ డివిజన్ మడికొండ - ధర్మసాగర్ రోడ్డు వినాయకనగర్ కాలనీలో సైడ్ డ్రెయినేజీ, సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో చిన్నపాటి వర్షానికే అంతర్గత రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. మురుగునీరు రోడ్లపైకి చేరడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాళీ స్థలాల్లోకి వరద నీరు చేరడంతో దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

ఎల్లంబజార్‌లో సాయిబాబాకు పంచామృతాభిషేకాలు

రామన్నపేట: గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయిసేవాదళ్ ఆధ్వర్యంలో వరంగల్ ఎల్లంబజార్‌లోని సాయి సేవాదళ్ మందిరంలో వేడుకలను ఆదివారం నిర్వహించారు. బాబా విగ్రహానికి సేవాదళ్ సభ్యులు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు వివిధ పండ్ల రసాలు, డ్రైఫ్రూట్స్, పూలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు ఆరుట్ల శ్రీనివాస్, సభ్యులు రమేష్, శ్రీనివాస్, మోహనకృష్ణ, మహేష్, గురుస్వామి, శివ, జగదీశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.



కనులపండువగా శాకంబరీ వేడుకలు



ఖిలా వరంగల్: లలితాదేవి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



కుంకుమ పూజలో మహిళలు



పుష్పాలంకరణలో లక్ష్మీనృసింహ స్వామి

ఖిలా వరంగల్: ఆషాఢ మాసం, గురుపౌర్ణమిని పురస్కరించుకుని వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో లలితాదేవి అమ్మవారి సంపూర్ణ శాకంబరీ ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరచార్యులు, ఆలయాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ కుమారస్వామి, ఆలయ కమిటీ బాధ్యులు మల్ల య్య, మంచాల కృష్ణమూర్తి, రావికంటి అశోక్, చింతం యాదగిరి, శ్రీరాంరాజేష్, రావికంట అశోక్, నవీన్, ఆడెపు శ్యామ్, ఓరగంటి విమల, మంచాల రాణి పాల్గొన్నారు.

పుష్పాలంకరణంలో లక్ష్మీనృసింహ స్వామి

రామన్నపేట: ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని భద్రకాళి రోడ్డులోని సింహాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నవకలశ స్థపన, పంచామృతాభిషేకం, పండ్ల రసాలు, డ్రైఫ్రూట్స్‌తో పాటు స్వామి వారికి 108 కలశాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పలు రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు తాటికొండ రాము, వేణుగోపాల్, గోపికృష్ణ, గందె నవీన్‌కుమార్, బుద్ద జగదీశ్వర్, తోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో..

కాశిబుగ్గ: కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ సహిత హరిహరపుత్ర అయ్యప్ప, ఓంకారేశ్వర, సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి, శాకంబరీ పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని లలితాత్రిపుర సుందరి, ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామిని కూరగాయలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పూజా కార్యక్రమంలో అర్చకులు శ్రీకాంతాచారి, మధు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ: లలితాత్రిపుర సుందరి



కాశిబుగ్గ: ఆంజనేయ స్వామి



కాశిబుగ్గ: అయ్యప్ప స్వామి



కాశీ విశ్వేశ్వర దేవాలయంలో..

టీఎస్ఎస్పీలో లష్కర్ బోనాలు

మామునూరు: ఆషాఢమాసం సందర్భంగా మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లోని ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం సాయంత్రం లష్కర్ బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఆలయ పూజారి మూర్తి ఆధ్వర్యంలో కమాండెంట్ రాంప్రసాద్ పర్యవేక్షణలో గుడినిర్మాణ కమిటీ సభ్యుల నేతృత్వంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలతో గుడికి చేరుకుని పరమాన్నాన్ని నైవేద్యంగా పెట్టి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ముత్యాలమ్మను కమాండెట్ రాంప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు దర్శించుకున్నారు. కార్యక్రమంలో టీఎస్ఎస్పీ అధికారులతో పాటు కార్పొరేటర్ జలగం అనిత, తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

● అలుగు పోస్తున్న చెరువులు



సోమిడి చెరువు మత్తడి వద్ద స్థానికులు



మత్తడి పోస్తున్న హనుమకొండలోని వడ్డేపల్లి చెరువు